సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన అర్చకులు

సీఎం రేవంత్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న అర్చకులు

చారకొండ, డిసెంబర్ 24 : రెండో అప రభద్రాదిగా పేరుగాంచిన సిరునగండ్ల సీతా రామచంద్రస్వామి ఆలయ చైర్మన్ డేరం రామశర్మ ఆధ్వర్యంలో అర్చకులు హైదరా బాద్‌లో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువ, పూల మాలతో ఘనంగా సన్మానించారు. సీరామ చంద్రస్వామి ఆలయ చిత్రపటం, జ్ఞాపి కను అందజేశారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించి యాదాద్రి తరహాలో భక్తులకు సౌకర్యాలు కల్పించి, అన్ని విధా లుగా అభివృద్ధి చేయాలని వారు సీఎంను కోరారు. సీఎం సానుకూలంగా స్పందిచి గొప్ప పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. సీఎం కలిసిన వారిలో అర్చకులు లక్ష్మణ్‌శర్మ, మురళీధర్ శర్మ, ప్రవీణ్‌శర్మ, వేణుశర్మ, రఘుశర్మ తది తరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపీ

గుండూర్‌లోఅభి వృద్ధిప నులుప రిశీలిస్తున్న ఎంపీ రాములు

కల్వకుర్తి, డిసెంబర్ 24 : మండలంలోని గుండూర్ గ్రామంలో చేపట్టిన పలు అభి వృద్ధి పనులను ఆదివారం ఎంపీ పోతుగంటి రాములు పరిశీలించారు. స్వంత గ్రామ మైన గుండూర్‌లో పలు అభివృద్ధి పనులుకు నిధులు కేటాయించిన నేపథ్యంలో పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన జెడ్పీ ఉన్నత పాఠశాల భవనం, పశు వైద్యశాల, పాలశీతలీకరణ కేంద్రం భవనాలను త్వరగా ప్రారంభోత్సవా లకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో దళితవాడల్లో తిరుగుతూ చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలో అవసరమైన చోట అభివృద్ధి పనులను నిధులు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కిష్టారెడ్డి, శ్రీనివాసరావు, వార్డు సభ్యులు వెంకటయ్య, లక్ష్మయ్య, గ్రామస్తులు కుమారస్వామి, శ్యాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కల్వకుర్తి, డిసెంబర్ 24 : మున్సిపాలిటీ 19వ వార్డుకు చెందిన సయ్యద్‌నవాజ్ కుటుంబ సభ్యులను ఆదివారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో నవాజ్ చనిపోవడంతో బాధిత కుటుంబాన్ని ఓదార్చిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం రూ.35వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షాహెద్, మాజీ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్లు సూర్యప్రకాశ్‌రావు, బోజిరెడ్డి, సైదులు, తాహెర్‌అలీ, ఖలీల్, చెన్న కేశ వులు, ముజ్జు, ఖాదర్, ముక్రం, హసన్ తదితరులు పాల్గొన్నారు. కాగాతర్నికల్‌లో ఇటీ వల మృతి చెందిన మొగులాన్ కుటుంబ సభ్యులను ఆదివారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి రూ.10వేల య ఆర్థిక సాయం అందించి ఓదార్చారు.

ఆర్టీసీ ఉద్యోగులకు మాస్కుల పంపిణీ

బస్టాండ్‌లో ఆర్టీసీ ఉద్యోగులకుమా స్కులు పంపిణీ చేస్తున్న డీఎం

కొల్లాపూర్, డిసెంబర్ 24: దేశవ్యాప్తంగా కరోనా వ్యాధి కేసులు నమోదవుతున్న నేప థ్యంలో ఆర్టీసీ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఆదివారం కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉమాశంకర్ బస్టాండ్‌లో ఉద్యోగులకు కరోనాపై అవగా హన కల్పించి మాస్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్యూటీకి వెళ్లేటప్పుడు విధిగా మాస్కులు ధరించాలని సూచించారు. అనం తరం బస్సుల్లో ప్రయా ణిస్తున్న వారికి కరోనా మహమ్మారిపై అవగాహనకల్పించారు. ప్రయాణం చేసే టప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజరు బాలసరస్వతి, కండెక్టర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 24 : బడీడు పిల్లలంతా చదువుకోవాలనే లక్ష్యంతో విద్యా శాఖ ఈనెల 11 నుంచి నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమం కొనసాగుతుంది. బడీడు పిల్లలను బడిలో చేర్పించేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా వచ్చేనెల 2024 జన వరి 10 వరకు ప్రత్యేక కార్యక్రమం చేపడుతోందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధి కారి షర్ఫొద్దీన్ తెలిపారు. బడిబయట పిల్లల గుర్తింపు పేరిట (అవుట్ ఆఫ్‌స్కూల్ చిల్డ్ న్-ఓఎస్సీ) సర్వేను చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీంతో జిల్లా విద్యాశాఖ అధికారులు ఆ దిశగా చర్యలకు చేపట్టిందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చి దిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్బంధ విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తున్నా యని, ఇందులో భాగంగా పాఠశాలలకు రాని, మొత్తానికి బడిలో చేరని పిల్లలను తేల్చేం దుకు విద్యాశాఖ సమాయత్త మైందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CC CAMERAS
★ CC TV's set కేవలం 8,999/- మాత్రమే 4 no's Cam's, I XVR, 500 GB HDD, 40 Mtr. Cable, Cell No.6303105278, 9866794809.
NT-MBNR

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

వైభవంగా అంజన్న ఉత్సవాలు

అమ్రాబాద్, డిసెంబర్ 24: పదర మండలం మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. ఆదివారం ఉదయం ఆలయంలో విఘ్నేశ్వరపూజ, రుద్రహోమం, నిత్యోపాసన బలిహరణ, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి పార్వతీ పరమేశ్వరుల కల్యాణమహోత్సం, గజవాహనసేవ నిర్వహిం చినున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అంజన్న స్వామిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటు న్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఇరుముడి

లింగాల, డిసెంబర్ 24: మండలంలోని లింగాల, కొత్తకుంటపల్లి, శాయిన్‌పేట తదితర గ్రామాల్లో ఆదివారం ఆంజనేయస్వామి మాల ధారులు ఇరుముడి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. ఈ సందర్భంగా కోదం డరామాలయంలో గురుస్వామి బీమయ్య ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి హోమం, పడిపూజ కార్యక్రమం నిర్వహించి ఇరుముడి కట్టుకున్నారు. శాయిన్‌పేటలో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మాలధారులు ఇరుముడి కట్టు కొని ర్యాలీగా ప్రత్యేక వాహనాల్లో మద్దిమగు డుకు తరలి వెళ్లారు. ఆలయాల్లో భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో ఆంజనేయ, అయ్యప్ప స్వాములతో పాటు భక్తులు పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, డిసెంబర్ 24 : మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో హనుమాన్ నామస్మరణతో మారు మోగింది. వందలాదిగా భక్తులు పాల్గొని స్వాముల ఇరుముడిలో వడిబియ్యం పోశారు. అనంతరం వేదమంత్రోత్సవాలతో పండితులు, గురుస్వాములు ఇరుముడి కట్టి స్వాముల తలపై పెట్టి ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేయిం చారు. అనంతరం మద్దిమడుగు పుణ్యక్షేత్రానికి స్వాములు తరలివెళ్లారు. భక్తులకు అన్నదనాం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజీనా యక్, బీఆర్ఎస్ యాత్ మండల అధ్యక్షుడు యూదగిరి, కరాటే మాస్టర్ చందు , శ్రీనునా యక్, స్వాములు తదితరులు ఉన్నారు.

మద్దిమడుగులో అంజన్న విగ్రహాన్నిఊ రేగింపుగాతీ సుకువెళ్తున్న ఆలయ అర్చకులు

భక్తి శ్రద్ధలతో హనుమత్ వ్రతం

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 24: నాగర్క ర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డ వినోభ నగర్ కాలనీలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం నాడు భక్తి శ్రద్ధలతో హనుమత్ వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఆలయ ప్రధాన అర్చకులు నర్వ వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో కార్తీక మాసం మొదలుకొని భక్తుల గృహాల్లో భజనలు చేసి, సంజీవ ఆంజనేయస్వామివా రిని 41 రోజులు ఆకుపూజలతో కొలిచారు. శని వారం రాత్రి నుండి అఖండ భజనలు చేసి, ఆలయ అర్చకులు శివవరప్రసాద్ ఆధ్వర్యంలో వైభవంగా హనుమత్ వ్రతం నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భజ నలు ఏర్పాటు చేశారు.

క్రిస్మస్‌వే డుకలకు చర్చిల ముస్తాబు

నాగర్‌కర్నూల్‌లో ముస్తాబైన ఎంబీ చర్చి

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 24 : జిల్లాలో క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబయ్యాయి. పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో వెలసిన చర్చిలు సోమవారం జరిగే వేడుకలకు ముస్తాబు చేశారు. విద్యుత్‌దీపా లతో సుందరంగా చర్చిలను అలంకరించారు. పట్టణంలోని ప్రధాన ఎంబీ చర్చితోపాటు స్థానిక లిటిల్‌ఫ్లవర్ పాఠశాల ఆవరణలో చర్చి, బీసీ కాలనీ, మండలంలోని ఆయా గ్రామాల్లో చర్చిలకు ముస్తాబు చేశారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 24 : మండలం లోని తర్నికల్, జిళ్ళెల్ల, పంజుగుల, రఘుపతి పేట, మార్చాలతో పాటు ఆయా గ్రామాల్లో క్రిస్మస్ పండగ వాతావరణం ప్రారంభమైంది. క్రిస్మస్ పండగ సందర్భంగా శోభాయమా నంగా అలంకరిస్తున్నారు. రంగురంగుల నక్షత్ర దీపాలతో అలంకరిచారు. క్రిస్టియన్ సోదరుల ఇండ్లకు రాత్రివేళల్లో ఇంటింటికీ తిరుగుతూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, డిసెంబర్ 24 : మండలంలోని మంగనూరు, గంగారం గ్రామంలో చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక వేడుక లను నేడు నిర్వహిస్తున్నట్లు చర్చి ఫౌండర్ సీపీ సైమాన్ తెలిపారు. సోమవారం క్రిస్మస్ రోజు ఉదయం 10గంటల నుంచి ప్రత్యేక ప్రార్థన, క్రిస్మస్ పాటలు గీతాలాపన, సందేశం పాస్టర్ ద్వారా అందిస్తారన్నారు. వస్త్రాల పంపిణీ, జన్మదినోత్సవ కేక్ కటింగ్ వేడుకలుంటాయని మంగనూర్ చర్చ్ సంఘ పెద్ద సీఆర్ సుధాకర్, ట్రెజరర్ జయరాజ్ తెలిపారు.

కొల్లాపూర్‌లో.

కొల్లాపూర్, డిసెంబర్ 24: క్రైస్తవులకు పవి త్రమైన పండుగ క్రిస్మస్ వేడకలకు పట్టణంలో చర్చీలు ముస్తాబయ్యాయి. ఈ సందర్భంగా పట్టణంలోని చుక్కాయపల్లి కాలనీ, పెంట్లవెల్లి రోడ్డులోని, జంగాలకాలనీ, పీజీ కాలేజీ సమీ పంలోని చర్చీలను నిర్వాహకులు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

కోడేరులో..

కోడేరు,డిసెంబర్ 24: క్రైస్తవుల పవిత్ర పండుగ క్రిస్మస్‌ను పురస్కరించుకొని మండ లంలోని వివిధ గ్రామాల్లోని చర్చీలు ముస్తాబ య్యాయి. కోడేరు, ఎత్తం, రాజాపూర్‌లో చర్చి లను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

హిజ్రాలుబ లవంతపు వసూళ్లు చేస్తేకఠి నచర్యలు

• డీఎస్పీ మోహన్‌కుమార్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 24 : జిల్లా కేంద్రంలోని ఓ శుభకార్యంలో హిజ్రాలు అక్రమ వసూళ్లకు పాల్పడి సదరు ఫంక్షన్ నిర్వాహకులను ఇబ్బందులు గురిచేసినట్లు తెలిసింది. బంధువుల సమక్షంలో నిర్వహి స్తున్న శుభకార్యం వద్దకు వచ్చి డబ్బులకోసం ఇబ్బంది పెడుతుండడంతో నిర్వాహకులు ఏమీ చేయలేని నిస్సాహాయస్థితిలో పడ్డారు. చివరకు వారు అడిగిన డబ్బులు ఇచ్చే వరకు శుభకార్యాన్ని కొనసాగించలేదు. కాకా ఈ మధ్యకాలంలో పట్టణ ప్రాంతంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ హిజ్రాల వసూళ్లు కార్యక్రమం ఎక్కువైందని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలావుండగా ఆది వారం ఓ ఫంక్షన్‌లో హిజ్రాలు చేసిన సంఘ టన విషయం డీఎస్పీ మోహన్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. హిజ్రాలు బెదిరింపులకు పాల్ప డితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు.

శారీరక ఆరోగ్యానికి క్రీడలు అవసరం

• మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం
• ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ ప్రారంభం

కల్వకుర్తి, డిసెంబర్ 24 : క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పేర్కొన్నారు. మున్సిపాలిటీ సమీపంలోని అక్షరవనంలో వందేమాతరం ఫౌండేషన్, షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న ఉమ్మడిజిల్లా స్థా యి బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ఆది వారం మున్సిపల్ చైర్మన్, రెవెన్యూ పరిపాల నాధికారి చంద్రశేఖర్ ప్రారంభించారు. టోర్న మెంట్‌లో 70 జట్లు పాల్గొంటున్నాయి. టోర్ని ప్రారంభం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం మాట్లాడుతూ.. వం దేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చదువుతో పా టు క్రీడ లకు ప్రోత్సాహం ఇవ్వడం చాలా అభినందనీ యమన్నారు. దైనందిక జీవితంలో క్రీడలు కూ డా భాగమేనని చెప్పారు. క్రీడాస్ఫూర్తి జీవి తంలో ఎంతగానో ఉపకరిస్తుందని తెలి పారు.అంతకు ముందు ఎస్‌బీఐ జోగులాంబ రీజినల్ చీఫ్ మేనేజర్ అమర్‌బాబు మాటా డుతూ..క్రమశిక్షణతో సా ధనచేస్తే ఆటల్లో మంచి ప్రావీణ్యత సాధించవచ్చని చెప్పారు. గ్రామీణ క్రీడాకారులకు ఎస్బీఐ ఎల్లవేళలా ప్రోత్సాహం అందిసుందన్నారు. కార్యక్ర మంలో శశాంక్‌రెడ్డి, మాధవరెడ్డి, మేనేజర్ జితేందర్, శ్రీధర్, క్రీడాకారులు రామకృష్ణ, పీఈటీ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

శ్రీశైలం.. భక్తజనస ందోహం

దర్శనానికి క్యూలో వెళ్తున్న యాత్రికులు

శ్రీశైలం, డిసెంబర్ 24 : శ్రీశైల భ్రమరాం బికా మల్లికార్జునస్వామి అమ్మవార్లను దర్శిం చుకునేందుకు ఆదివారం వేలాదిగా భక్తులు తరలిరావడంతో శ్రీశైల క్షేత్ర పుర వీధులన్నీ కిటకిటలాడాయి. వరుస సెలవులు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో శ్రీశైల మహాక్షేత్రం శివనామస్మరణతో మార్మో గింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రి కులు తెల్లవారుజామునే తలనీలాలు సమర్పిం చుకొని పాతాళగంగలో స్నానాలు అచరించి మొక్కులు తీర్చు కున్నారు. స్వామి అమ్మవార్ల దర్శనం కోసం వేచి ఉండే కంపార్టుమెంట్లు భక్తులులతో కిక్కిరిసిపోయాయి. ఉచిత దర్శ నానికి 6 గంటలు, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనానికి రెండు నుంచి మూడు గంటల సమయం పడు తుండగా వేలాది మంది స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలి పారు. మండల దీక్షలు పూర్తిచేసుకుని శివస్వా ముల ఇరుముడి దీక్షా విరమణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు.

కొనసాగుతున్న ధనుర్మాస పూజలు

కొల్లాపూర్, డిసెంబర్ 3: పట్టణంలోని ఆలయాల్లో ధనుర్మాస పూజలు భక్తిశ్రద్ధలతో కొన సాగుతున్నాయి. ఆదివారం పట్టణంలోని రామమందిరంలోని కోదండరామస్వామి ఆలయంలో భక్తులు కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేశారు. ఆలాగే రామందిరంలో అర్చకులు రాఘవేం ద్రశర్మ, మాధవస్వామి ఆల యంలో సుబ్బరామయ్యశర్మ, బండయ్యగుట్టపై వేంకటేశ్వరాల యంలో నిత్యపూజలు కొనసాగాయి. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని పూజలు చేశారు.

స్వాములకు అన్నదానం

బల్మూరు, డిసెంబర్24: మండలంలోని బాణాల గ్రామంలో బీఆర్ఎస్ నా యకుడు రాత్ల వత్ రమేశ్‌నాయక్ ఆదివారం ఆంజనేయస్వామి మాలాధారుల ఇరుముడి సందర్భంగా అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు రాములు, జగదీశ్, రవి, అరుణ్, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

వంగూరు, డిసెంబర్ 24 : ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు ఆనంద్‌రెడ్డి,అంకు సురేందర్ ఆదివారం ప్రకటనలో కోరారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కోసం రైతుబంధు కింద నిల్వ ఉంచిన రూ.7500 కోట్లను ఇంత వరకు రైతుల ఖాతాలో జమ చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కేవలం ఎకరా లోపు రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం వారి ఖాతాలో జమ అయ్యాయని, మిగిలిన రైతులకు ఇంతవరకు జమ కాలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నిల్వ చేసిన నిధులు ఎక్కడికి పోయాయని వారు ప్రశ్నించారు.

ధ్యాన సాధనతో ఆనందమయ జీవితం

• మహాయాగంలో పాల్గొన్న ఆధ్యాతిత గురువులు, పిరమిడ్ మాస్టర్లు
• అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కడ్తాల్, డిసెంబర్ 24 : నిత్య ధ్యాన సాధ నతో ఆనందయ జీవితాన్ని గడపవచ్చని అహింసా, ధ్యానం, సేవ, సత్యంపై పీఎస్ఎ స్ఎం నిలబడిందని ధ్యాన గురువు పరిమళ పత్రీ అన్నారు. కడ్తాల్ సమీపంలోని కైలాసపురి మహేశ్వర మహాపిరమిడ్‌లో పిరమిడ్ స్పిరిచ్ వల్ ట్రస్టు చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న సుభాష్‌పత్రీజీ ధ్యాన మహాయాగం-2 ఆదివారం నాలుగో రోజుకి చేరుకుంది. ఆదివారం ఉదయం 5నుంచి 8గం టల వరకు ప్రాతఃకాలంలో నిర్వహించిన సంగీత ధ్యానానికి ధ్యానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ధ్యానులనుద్దే శించి పరిమళ ప్రతీ మాట్లాడుతూ ధ్యానంతో సుభాష్‌పత్రీజీ అతి పెద్ద సామ్రాజాన్ని నిర్మిం చుకున్నారని తెలిపారు. ప్రపంచశాంతికి పత్రీజీ చేసిన సేవలు మరవలేనివ న్నారు. నిత్య ధ్యానం, శాఖహార జగత్ నిర్మాణమే ధ్యానుల లక్ష్యమని పేర్కొన్నారు. ధ్యాన ప్రచారంలో ధ్యానులు చేస్తున్న కృషి అద్భుతమ న్నారు. సమాజంలో గురువే ప్రత్యక్ష దైవమని, పత్రీజీ ధ్యాన సభలో పాల్గొన్న విదేశీ వనీ తలు జెన్నీఫర్, ఏమీలు తమ అను భవాలను ధ్యానులకు వివరించారు. అనంతరం క్యాలెం డర్, ఓషో రజనీశ్ రచించిన జీవిత రహస్యాలు తెలుగు పుస్తకం, పండంటి రాజమణి రంచించిన అగ్నిస్పర్శ, పిరమిడ్ పైమా రూపొందించిన సోల్ ఫుల్ జర్నీ పుస్తకా లను ఆవిష్కరించారు.రామన్నగూడెం గ్రామ సర్పంచ్ రూ.2 లక్షలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాంబశివరావు , నిర్వాహకులు, ఇతర కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన మహాయాగంలో మాట్లాడుతున్న పరిమళ

పాల్గొన్న ధ్యానులు

గీతాలు ఆలపిస్తున్న గాయకుడు

తృటిలో తప్పిన ప్రమాదం

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 24 : జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్‌పై శని వారం మధ్యరాత్రి జరిగిన కారు ప్రమా దంలో ఐదుగురి యువకులకు తృటిలో ప్రమాదం తప్పింది. తాగిన మైకంలో కారును ఇష్టారాజ్యంగా నడిపించి అదుపు తప్పడంతో తృటిలో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కారు విద్యుత్ స్తంభానికి తగిలి పల్టీలు కొట్టినట్లు సమాచారం. ప్రమాదా నికి గురైన వారంతా నాగర్‌కర్నూల్‌కు కేంద్రానికి చెందిన యువకులుగా స్థాని కులు పేర్కొంటున్నారు. ఇలాంటి సంఘట నలు స్థానికంగా మధ్యరాత్రి వేళల్లో తరచూ జరుగుతున్నాయని, ఎవరూ పట్టించుకునే వారు లేరని ప్రజలు ఆరోపిస్తున్నారు.

క్లాస్‌మెట్‌క్లబ్ డివిజన్ అధ్యక్షుడిగా రమణ

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 24 : డివిజన్ అధ్యక్షుడిగా రమణకుమార్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో నిర్వహిం చిన క్లాస్‌మెట్ క్లబ్ సమావేశంలో రమణకు మార్‌ను ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ఖాజ, కోశాధికారిగా రవికిరణ్, ఉపా ధ్యక్షుడిగా డీవీ నారాయణను ఎన్నుకు న్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రాఘవేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివా సులు, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎంపీడీవో ఎస్.రామ్మో హన్, ఎన్.చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివా సులు, స్వామి, లక్ష్మణస్వామి, సంబు పాండు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

చారకొండ, డిసెంబర్ 24 : కడుపు నొప్పి భరించలేక గులికల మందు తిని గిరి జన మహిళ మృతి చెందిన ఘటన మండ లంలోని జేపల్లి పంచాయతీ పరిధిలో నెమ లిగుట్టతండాలో ఆదివారం చోటు చేసుకు న్నది. హెచ్‌సీ నాగయ్య కథనం ప్రకారం.. నెమలిగుట్టతండాకు రాత్లావత్ బుజ్జి (40) కడుపు నొప్పి బాధపడుతూ భరించలేక ఈనెల 20న ఇంట్లో ఎవ్వరూ లేని సమ యంలో గులకల మందు తిని అపస్మారక స్థితిలో పడింది. స్థానికులు గమనించి వెంటనే కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు చికిత్స అందించారు. ఆమె పరిస్థితి విష మించడంతో హైదరాబాద్‌లో ఉస్మానియా దవాఖానకు తరలించి చికిత్స చేశారు. అక్కడే చికిత్స పొందుతూ ఆదివారం తెల్ల వారుజామున మృతి చెందినట్లు చెప్పారు. మృతురాలికి భర్త లక్ష్మణ్‌తో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా స్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 24: జిల్లా స్థాయి క్రీడల్లో శిశుమందిర్ విద్యార్థులు ప్రతిభ చాటారని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మంతటి క్రాంతికుమార్ తెలిపారు. ఆది వారం నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన శిశు మందిర్ పాఠశాలల జిల్లా స్థాయి ఖేల్‌కూద్ క్రీడల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రత్యూష కబడ్డీలో, అజిత్ టీం ద్వితీయ స్థానంలో నిలిచాయన్నారు. 200 మీటర్ల పరుగు పందెంలో లింగేశ్వర్ ద్వితీయ బహుమతి, హైజంప్‌లో గంగాధర్ ప్రథమ బహుమతి, లాంగ్‌జంప్‌లో ప్రత్యూష మొదటి బహుమతి సాధించారని తెలి పారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు పోల సత్యనారాయణ, గార్లపాటి పాండు, కోట భాస్కర్, ఇంది రమ్మ, మాధవి అభినందించారు.

ఉమా మహేశ్వరుడిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 24: మండలంలోని ఉమా మహేశ్వరాల యాన్ని ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కుడు శ్రీకాంత్ భీమా కార్యకర్తలతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటస్వామి, కొర్ర వంశీనాయక్, ప్రభా కర్ పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 24: క్రీడాలతో ఉజ్వల భవిష